

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 30 జనవరి 2026 పేజీలు 8


# కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- 60 డివిజన్ లలో 50 స్థానాలకు పైగా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం
- పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక
- మేయర్ డిప్యూటీ మేయర్ ఎంపిక అధిష్టానం నిర్ణయం



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోందని, 60 డివిజన్లలో 50కి పైగా స్థానాలు గెలుచుకొని కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తామని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రమే కాదని, మహబూబ్‌నగర్ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలుగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తోందని, అందుకే రాబోయే మూడు సంవత్సరాలతో పాటు మరో ఐదు సంవత్సరాలు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 75 సంవత్సరాల చరిత్రలో ఎవరూ చేయలేని అభివృద్ధి, పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకున్న అభివృద్ధి మహబూబ్‌నగర్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను భవిష్యత్ జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని 603 కోట్ల రూపాయలతో నిర్మిం చేందుకు ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి శంకుస్థాపన చేయడం చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. అలాగే విజన్--2047ను లక్ష్యంగా పెట్టుకొని 220 కోట్ల రూపాయలతో శాశ్వతంగా తాగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు కూడా ముఖ్యమంత్రి స్వయంగా శంకుస్థాపన చేయడం మహబూబ్‌నగర్ ప్రజల అదృష్టమని అన్నారు. విద్య, మౌలిక సదుపాయాలకు పెద్దపీట మహబూబ్‌నగర్‌కు ఐఐఐటీ కళాశాల కేటాయించడం ద్వారా ఈ ప్రాంతాన్ని విద్యా హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, 600 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఈ కళాశాల కోసం తొలి దశలోనే 200 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. నగరంలో 150 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, షెడ్లు, పార్కులు, వీధి లైటింగ్ వంటి అనేక అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, అడిగిన ప్రతిదీ మహబూబ్‌నగర్ ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం ఇది అని ఆయన అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఎవరి జోక్యం ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా మూడు సర్వేలు నిర్వహిస్తుందని, తాను వ్యక్తిగతంగా మరో రెండు సర్వేలు చేయిస్తానని తెలిపారు. ప్రజల్లో విశ్వసనీయత, పార్టీపై నిబద్ధత, గెలుపు అవకాశాలను పరిగణనలోకి తీసుకునే అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వారినే పరిగణనలోకి తీసుకుం టామని, స్వతంత్రంగా నామినేషన్ వేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించ బోమని స్పష్టం చేశారు. పార్టీ లైన్ అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎంపికపై తాను సూచన మాత్రమే చేయగలనని, తుది నిర్ణయం పీసీసీ, ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రులు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటారని తెలిపారు. ఎవరూ ఊహాగానాలతో వార్తలు రాయకూడదని ఆయన మీడియాను కోరారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ నాయకత్వంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం 8 కమిటీలను ఏర్పాటు చేసి, ఒక కుటుంబంలా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేస్తామని చెప్పారు. మహబూబ్‌నగర్ భవిష్యత్తును, తలరాతను మార్చే బాధ్యతతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, అమరేందర్ రాజు, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**- కోస్గి, మద్దూర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ సిక్త పట్నాయక్**



**కోస్గి సూర్య న్యూస్:** కోస్గిమద్దూర్ మున్సిపాలిటీలలో నామినేషన్ల ప్రక్రియ ను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. గురువారం ఆయా మున్సిపాలిటీలలో నామినేషన్లు ఎక్కువ సంఖ్యలో దాఖలు అయ్యే అవకాశం ఉందని, అధికారులు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కలెక్టర్ జిల్లాలోని మద్దూరు, కోస్గి మున్సిపాల్టీల లో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా కేంద్రా ల్లోని ఆర్వోలకు నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉప సంహరణ ప్రక్రియలకు సంబంధించి సలహాలు, సూచనలు చేశారు. హెల్ప్‌డెస్క్ ద్వారా అభ్యర్థులకు ఉన్నఅనుమానాలు, సందేహాలను నివృత్తి చేయాలన్నారు. కేంద్రాల్లో నామినేషన్ల పత్రాలను తెలుగు తో పాటు ఇంగ్లీష్ బాషలో ఉన్నవికూడా అందుబాటులో ఉంచాల న్నారు. అన్ని వార్డుల ఓటరు జాబితాలను ఉంచుకోవాల న్నారు. తొలి రోజు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయని ఆర్‌వోలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన నామినేషన్లను ఎప్పటికప్పుడు స్కాన్ చేసి టీ పోల్ అప్ లోడ్ చేయించాలని కమిషనర్లను ఆదేశించారు. ఫ్రీ స్క్రూటినీ, హెల్ప్‌డెస్క్, నోడివ్‌సర్టిఫికేట్‌సెంటర్‌ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా మున్సిపాలి టీలకు వంద మీటర్ల దూరంలోనే వాహనాలు నిలిపి అభ్యర్థులు వచ్చేలా పోలీసులు భద్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ వేసే అభ్యర్థి వెంట ఒక ప్రతిపా దకుడు, ఒక సాక్షి మొత్తం ముగ్గురికి మాత్రమే కేంద్రం లోపలికి అనుమతించాలని కమిషనర్లకు సూచించారు. కోస్గి మున్సిపాలిటీ పై అంతస్తు భవనంలో

మిగతా 2లో

# గ్రామీణ విద్యకు కొత్త దిశ

- రాయిచెడ్‌లో యంగ్ ఇండియా పాఠశాల
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం
- నిర్మాణ పనులు ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశం
- స్థలాన్ని పరిశీలించి మౌలిక వసతులపై అధికారులతో సమీక్ష
- అత్యాధునిక హంగులు, కార్పొరేట్ స్థాయి విద్య లక్ష్యం



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండలం రాయిచెడ్ గ్రామంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం రాయిచెడ్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 61/1లో ఉన్న ప్రభుత్వ భూమి 25 ఎకరాల్లో ఈ పాఠశాల నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక వసతులతో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మించనున్నట్లు తెలిపారు. స్థల పరిశీలన సందర్భంగా పాఠశాలకు అవసరమైన రహదారి సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ తదితర మౌలిక వసతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణ పనులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ముందుగానే కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన నివాస విద్య అందించడమే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను అత్యాధునిక హంగులు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని,

మిగతా 2లో

## జాబ్ మేళాను యువత సద్వినియోగపర్చుకోవాలి



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), మహబూబ్నగర్‌లో టియస్ కెసి వారి ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సహ కారంతో గురువారం జాబ్ మేళాను నిర్వహించారు. ఉద్యోగమేలలో భాగంగా 160 మంది అభ్యర్థులు పాల్గొనగా 80 మంది అభ్యర్థులు షార్ట్ లిస్ట్ మరియు 12 మంది అభ్యర్థులు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్స్ అందజేశారు.కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్ ఎంపికైన అభ్యర్థులను అభినందించారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే పద్మా అనురాధ, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ జె. శ్రీదేవి మరియు టి ఎస్ కే సి మెంటర్ పి స్వరూప, మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ ట్రైనింగ్ ఆఫీసర్ ఎండి ఫయాజ్, మహమ్మద్ జుబేళ్ళ,సందీప్, రంజిత్ మొబిలైజర్ తదితరులు పాల్గొమారుత్.

## టిఆర్ఎస్ నుండి నామినేషన్‌లు దాఖలు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీలో బుధ గురువారం 2 రోజులు భారతీయ రాష్ట్ర సమితి పార్టీ నుండి నామినేషన్లు వేయడం జరిగింది .వారిలో కొందరికి బీఫారాలు కూడా అందజేసినట్లు మండల పార్టీ నాయకులు తెలిపారు. పదవ వార్డు నుండి శైలజ శివకుమార్, ఆరో వార్డు నుండి గడ్డమీది గాయత్రి శ్రీనివాసులు ,ఐదో వార్డు నుండి జానకి రాములు ,రెండవ వార్డ్ నుండి జయరాం నాయక్ ,ఎనిమిదో వార్డు నుండి ప్రవంతి రాజు, 9వ వార్డు నుండి కొత్త బోయ శివాని శేఖర్ నామినేషన్లు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి కొడుకు కనపడుట లేదు





**ధరూర్ సూర్యన్యూస్:** మండల పరిధిలోని పార్చర్ల గ్రామంలో గత వారం రోజులుగా తల్లి కొడుకు కనపడకుండా పోవడం జరిగింది. గ్రామానికి చెందిన సిందనూరు మమత తన కుమారునికి ఆరోగ్యం బాగాలేదని హాస్పిటల్కి చూపించుకొని వస్తానని బయలుదేరిన తల్లి మమత కుమారుడు ప్రదీప్ ఇద్దరు ఇంటికి తిరిగి రాలేదు ధరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంప్లైంట్ నమోదు చేశారు.అంజి కుమారుడు కనపడితే ఆచూకీ తెలిసిన యెడల ఈ క్రింది నెంబర్లకు కాల్ చేయాలని ధరూర్ పోలీసులు తెలిపారు. ఫోన్ నెంబర్ :9676672466, 8919295628.

## నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

భద్ర పరిచిన బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని రకాల పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. కోస్ట్ లో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ ల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీల కమిషనర్లు శ్రీకాంత్, నాగరాజు, మేనేజర్లు, ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యకు కొత్త దిశ

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.అలాగే నిర్మాణ పనులకు సంబంధించి భూవివాదాలు లేదా పరిపాలనా అడ్డంకులు తలెత్తకుండా రెవెన్యూ అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రాజెక్టు సజావుగా అమలయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. జిల్లాలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన నివాస విద్య అందించడమే జిల్లా పరిపాలన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, ఉప్పునుంతల తహసిల్దార్ అర్జంకి సునీతతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భూ సేకరణ, నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష



**నాగర్ కర్నూల్ ,సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలో 167 కే జాతీయ రహదారి అవసరమైన చివరి దశలో ఉన్న కొల్లాపూర్, నాగర్ కర్నూల్ పరిధిలో ఉన్న భూ సేకరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో పురోగతిని, పరిహార చెల్లింపులను వేగవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి అధికారులు, రెవిన్యూ శాఖల అధికారులతో భూసేకరణ, నిర్మాణ పురోగతి పనులపై, అదనపు కలెక్టర్ పి అమరేందర్‌తో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న చివరి దశ భూసేకరణలో జాప్యం చేయకుండా మానవీయ కోణంలో రైతులకు లాభాలు వివరించి, త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు, ప్రాంతాల వారిలో అవసరమైన భూసేకరణలో సమస్యల వివరాలను కలెక్టర్ ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు.భూ సేకరణ పనులను వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్డీవో లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రెవిన్యూ జాతీయ రహదారి నిర్మాణ పనుల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులతో మాట్లాడి వారి ప్రయోజనాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భూసేకరణ నోటిఫికేషన్లు, పరిహారం, అవార్డుల ఖరారు వంటివి అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో, ఆదిత్య ధర్ త్రివేది, నాగర్ కర్నూల్, కొల్లాపూర్ ఆర్డీవోలు, సురేష్, బన్సీలాల్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ భద్రత వాహన వారోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్






**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్ర త వారోత్సవాల సంద ర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల మోటార్ వెహికల్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, కాబట్టి రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి మరియు వారి యొక్క లైసెన్స్ పునరుద్ధరించుకోవాలి. పిల్లలకు ఎటువంటి మోటర్ వెహికల్ ఇవ్వకూడదని అలాగే రోడ్డు పై పోయేటప్పుడు జాగ్రత్తగా బండి నడపాలని ముఖ్యంగా పిల్లలకు మోటర్ వాహనాలు ఇవ్వకూడదని 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు కచ్చితంగా మోటార్ వెహికల్స్ ఇవ్వకూడదని 18 సంవత్సరాలు దాటిన తర్వాత మాత్రమే మోటార్ వాహనాలు నడపాలని లేదంటే ప్రమాదాలు జరిగి వారి కుటుంబాలకు తీరని వేద కలుగుతుందని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ముఖ్యంగా తెలియజేయడమేమనగా మోటారు వాహనాలు నడిపేటప్పుడు వెనుక ఉన్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని కారులో ప్రయాణించేటప్పుడు కచ్చితంగా సీటు బెల్టు పెట్టుకోవాలని అలాగే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించి వారి జీవితాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా వెహికల్ ఇన్సూరెన్స్ కంపెన్సరిగా చేసుకోవాలని లేదంటే వారి కుటుంబాల జీవితాలలో చీకటి అమ్ముకుంటున్నారని కచ్చితంగా ప్రతి ఒక్క మోటార్ వెహికల్ ఉన్న వ్యక్తి మోటార్ వెహికల్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నవీన మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# జోరందుకున్న నామినేషన్ల పర్వం : నామినేషన్లకు నేడే చివరి అవకాశం



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** అల్లంపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎన్నికలకు నామినేషన్లు మొదటిరోజు మందకోడిగా సాగిన రెండో రోజు జోరుగా నామినేషన్ల పర్వం కొనసాగింది. అల్లంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తము 10 వార్డు కౌన్సిలర్లు గాను గురువారం నాడు 13 మంది నామినేషన్లు వేసినట్లు కౌన్సిలర్ గా ఎన్నికల అధికారులు వెల్లడించారు. మున్సిపాలిటీ చైర్మన్ పదవి బీసీ జనరల్ రిజర్వుడు రావడంతో పోటాపోటీగా తలపడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మొదటి రోజు ఇద్దరు మాత్రమే నామినేషన్లు దరఖాస్తులు చేసినట్లు. నేడు చివరి గా నామినేషన్లకు అవకాశం ఉండడంతో నామినేషన్లు జోరుగా కొనసా అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ బి ఆర్ఎస్. బిజెపి జనసేన పార్టీ అభ్యర్థులు కూడా పోటీలో ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మున్సిపాలిటీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఏది ఏమైనా మున్సిపాలిటీ చైర్మన్ పదవి కాంగ్రెస్ ఆ టిఆర్ఎస్ ఆ అన్నట్లుగా పోటీ పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఆరో వార్డులో కౌన్సిలర్ గా ముస్లిం ఓట్లు ఎక్కువగా ఉండడంతో ఫక్రుద్దీన్ అభ్యర్థి తలపడితే గెలిచే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి చైర్మన్ అభ్యర్థిగా ఇస్మాయిల్ కు ఇచ్చే అవకాశాలు అధిష్ఠానం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. బి ఆర్ఎస్ నుంచి మున్సిపాలిటీ ఎన్నికల్లోను ఇన్చార్జిగా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డికి బాధ్యతలు ఇచ్చిన. బి ఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థికి పోటీపడేందుకు అభ్యర్థులే ఏర్పడ నీ దుస్థితి కనబడుతుంది. ఇంతవరకు అభ్యర్థులకు బీఫారాలు రాకపోవడంతో. అభ్యర్థులను వార్డు కౌన్సిలర్ గానే గుర్తించే అవకాశాలు ఉన్నాయి. ఎంతమంది అభ్యర్థులు వేస్తారనేది శుక్రవారం తో తేలునున్నది. అల్లంపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పురుషులు 4650 మహిళలు 4940 ఓటర్లు ఉన్నట్లు అధికారుల ద్వారా వెల్లడైంది.

# పల్లె బాట కార్యక్రమంలో విద్యుత్ సమస్యలపై సమీక్ష



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కార చర్యలు చేపట్టేందుకు పల్లె బాట కార్యక్రమంను గ్రామ సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ.విద్యుత్ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి. ఆధ్వర్యంలో గ్రామంలో వార్డుల వారీగా పర్యటించారు. సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్ మాట్లాడుతూ తక్కువ వోల్టేజ్ సమస్యలు. పాడైపోయిన విద్యుత్ స్తంభాలు. లూజ్ వైర్లు. ట్రాన్స్‌ఫార్మర్ సంబంధిత ఇబ్బందులు.వంటి సమస్యలను ప్రజల నుంచినేరుగా.తెలుసుకుని విద్యుత్ అధికారులకు. తెలిపారు. ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై ప్రతి సమస్యకు ప్రాధాన్యత చూపిస్తామని, అన్నారు చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. పెద్ద సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు విద్యుత్ శాఖ గ్రామ పాలకవర్గం సమన్వయంతో సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో విద్యుత్ సమ్యలను పూర్తిగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మేకల శాంతమ్మ. గోవిందు లైన్మెన్లు రామచంద్రయ్య. శంకర్. గుణపురం గ్రామ ప్రజలు వడ్ల స్వామి. బాలకురుమూర్తి. రజిని బాబు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయం (కలెక్టరేట్) లోని రూమ్ నెం.120 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ) ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గురువారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన ఎన్నికల వ్యయం ను లెక్కించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ పి.శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పసుపుల నర్సింహ

### - మాజీ కౌన్సిలర్ మాచుపల్లి బాలస్వామి ఘన సన్మానం



**పెద్దకొత్తపల్లి/ కొల్లాపూర్:** పసుపుల నర్సింహని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించిన అనంతరం, ఆయనకు శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతోంది. ఈసందర్భంగా మాజీ కౌన్సిలర్ మాచుపల్లి బాలస్వామి పసుపుల నర్సింహని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బాలస్వామి మాట్లాడుతూ, పసుపుల నర్సింహ ప్రజా సేవలో అనుభవం కలిగిన నాయకుడని, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతులకు న్యాయమైన ధరలు, మార్కెట్ సదుపాయాల మెరుగుదల, పారదర్శక పాలన దిశగా ఆయన పని చేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా నియమితులైన పసుపుల నర్సింహ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకి కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన మాజీ కౌన్సిలర్ మాచుపల్లి బాలస్వామికి ధన్యవాదాలు తెలియజేస్తూ, రైతులసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం స్థానిక నాయకులు, కార్యకర్తల ఉత్సాహభరిత పాల్గొనడంతో ఆత్మీయంగా జరిగింది.

## 9వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా షేక్ రహీం పాష నామినేషన్ దాఖలు



**కొల్లాపూర్. సూర్య న్యూస్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో తొమ్మిదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా షేక్ రహీం పాష గురువారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వార్డులో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. షేక్ రహీం పాషను కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని జగదీశ్వర్, మహమ్మద్ గౌస్, పెద్దూరి లక్ష్మయ్యలు ప్రతిపాదించగా, నాయకులు, కార్యకర్తల హాజరుతో నామినేషన్ ప్రక్రియ ఘనంగా జరిగింది. తొమ్మిదవ వార్డు నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొని అభ్యర్థికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా షేక్ రహీం పాష మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి హాజరై మద్దతు తెలిపిన తొమ్మిదవ వార్డు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని, వార్డు అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలుతో తొమ్మిదవ వార్డులో ఎన్నికల పోరు మరింత ఉత్కంఠభరితంగా మారింది.

## చంద్రబండ తండాకు నూతన రేషన్ షాపు మంజూరు చేయాలి

### - గ్రామంలోనే బియ్యం పంపిణీ చేయాలి

### - తహసీల్దార్‌కు ఉపసర్పంచ్ శంకర్ నాయక్ వినతి



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** మండల పరిధిలోని చంద్రబండ తండా గ్రామానికి నూతన రేషన్ డీలర్‌ను నియమించి, ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని గ్రామంలోనే పంపిణీ చేయాలని కోరుతూ గురువారం గ్రామ ఉపసర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ యం. శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ శంకర్ నాయక్ మాట్లాడుతూ చంద్రబండ తండా గ్రామం నుంచి మారేడు మాన్ దిన్నె గ్రామం సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో, అక్కడి రేషన్ డీలర్ ద్వారా బియ్యం తీసుకోవడం వల్ల గ్రామప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామంలో సుమారు 176 రేషన్ కార్డులు ఉన్నాయని పేర్కొంటూ, తక్షణమే నూతన రేషన్ షాపును మంజూరు చేసి రేషన్ బియ్యం పంపిణీని చంద్రబండ తండాలోనే చేపట్టాలని కోరారు. వినతికి స్పందించిన తహసీల్దార్ యం. శ్రీనివాసులు తక్షణమే గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీకి చర్యలు తీసుకుంటామని, నూతన రేషన్ షాపు మంజూరుకు సంబంధించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, వార్డు మెంబర్ జరుపుల బుట్టి తారు నాయక్, కేతావత్ భాస్కర్ నాయక్, మూడావత్ బాలు నాయక్, కేతావత్ వేణుగోపాల్, జరుపుల నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకొత్తపల్లిలో వాసవి క్లబ్ ఆఫీసర్స్ ట్రైనింగ్ సెమినార్

### - సేవా సంకల్పానికి శిక్షణ బాట

### - పెద్దకొత్తపల్లిలో వాసవి క్లబ్ ఆఫీసర్స్ ట్రైనింగ్ సెమినార్





**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆధ్యాత్మికతతో పాటు సేవాభావంతో పులకరించింది. వాసవిక్లబ్, వనితాక్లబ్, పెద్దకొత్తపల్లి ఆధ్వర్యంలో క్లబ్ ఆఫీసర్స్ ట్రైనింగ్ సెమినార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసవియన్ సిల్వర్ స్టార్ కె.సి.జి.వై.ఎఫ్ మిడిదిట్టి రాధాకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్బుల పీఎస్టీలు అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు సమాజ సేవలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. క్లబ్ నిర్వహణలో పారదర్శకత, ఐక్యత, సేవా దృక్పథం తప్పనిసరిగా ఉండాలని, ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపట్టినప్పుడే వాసవి ఉద్యమానికి సార్థకత కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి వాసవియన్ సిల్వర్ స్టార్ కె.సి.జి.ఎఫ్ పోలా చంద్రమౌళి రీజియన్ చైర్మన్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్బులు చేస్తున్న సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆశాకిరణంగా మారాయని, ప్రతి సభ్యుడు సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా సమావేశంలో రీజియన్ పరిధిలోని 9 వాసవి క్లబ్బుల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, వివిధ హోదాల్లో ఉన్న సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జోన్ చైర్మన్లు, జోన్ కార్యదర్శి, జిల్లా జాయింట్ సెక్రటరీ పాల్గొని వాసవి సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేసే దిశగా సూచనలు చేశారు. సభ్యుల ఉత్సాహభరిత పాల్గొనడంతో సెమినార్ విజయవంతంగా ముగిసింది. వాసవి మాత ఆశీస్సులతో సమాజ సేవను మరింత విస్తృతంగా చేపట్టాలని ఈ సందర్భంగా వక్తలు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు చెల్లించాలని వచ్చే నెల 12న సమ్మెను జయప్రదం చేయండి



**రాజోలి సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వచ్చేనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నోటీసు రాజోలి ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్ కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయితీ సిబ్బంది మరియు కెవిపిఎస్ నాయకులు మాట్లాడుతూ పంచాయితీ సిబ్బందికి బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికుల్లో ఒకరు చనిపోతే వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని. ఉద్యోగంలో ఉన్న వారు ఎవరైనా చనిపోతే దాహన సంస్కారాలకు పదివేల నుంచి 20వేల రూపాయలు ఇవ్వాలని అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఇళ్ల స్థలం కూడా కేటాయించాలని కార్మికులకు అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సమ్మెలో ప్రతి కార్మికుడు వచ్చే నెల 12వ తేదీన పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు రమేష్ సార్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ విజయకుమార్ తెలంగాణ పంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి లక్ష్మన్న అధ్యక్షులు తిక్కన్న సహాయ కార్యదర్శి కృష్ణ సౌల్ రాజు మహేష్ సభ్యులు దస్తగిరి నరసన్న మద్దిలేటి వరదల అశోక్ సుందరాజు రంగన్న పాల్గొన్నారు. అనంతరం సమ్మె నోటీసుని ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్ కి అందజేసారు.

## ఫిబ్రవరి 2న పెద్ద ముందడిలో మండల స్థాయి సీఎం కప్ గురించి పోటీలు



**పెద్దమందడి సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ రెండో ఎడిషన్‌లో భాగంగా పెద్దమందడి మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించి గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సన్నాక సమావేశం జరిగింది ఈ సమావేశం ఎంపీడీవో పరిణతి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఫిబ్రవరి 2వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దమందడి క్రీడా ప్రాంగణంలో మండలంలోని నాలుగు క్లస్టర్లకు సంబంధించిన కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలకు నిర్వహించాలని నిర్ణయించారు ఈ పోటీల నిర్వహణకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని పెద్దమందడి సర్పంచ్ గంగమ్మ తెలిపారు సీఎం కప్ పోటీల ద్వారా గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు ఈ సందర్భంగా మండలంలోని యువతి యువకులు పెద్ద ఎత్తున ఈ పోటీలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు ఈ సమావేశంలో మండల విద్యాధికారి మంజులత ఎంపీ ఓ పుష్ప పందేటిపల్లి సర్పంచ్ మంజుల శ్రీశైలం బీడీలు అనిల్ కుమార్ రవి కుమార్ వెంకటేశ్వరరావు డాక్టర్ రాములు భగీదాసు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
30 జనవరి 2026

## విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలి : సర్పంచ్ రాము నాయక్



**కోయిలకొండ సూర్యాన్యూస్:** మండలంలో ఉన్న రాజు నాయక్ తాండ గ్రామపంచాయతీలో నీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులను సర్పంచ్ రాము నాయక్ కోరారు. గురువారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు కు ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులకు చెప్పే పాఠంశాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యాంశాలు బాగా చెప్పి వారిలో ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సర్పంచ్ కోరారు.

## వంకేశ్వరంలో ఘనంగా సైదులు బాబా గందోత్సవం

**పదర. సూర్య న్యూస్ :** పదర మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలో గురువారం నాడు ఘనంగా సైదులు బాబా గందోత్సవాన్ని నిర్వహించారు. ఈరోజు సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు పుల్లమ్మ స్వామి ఇంటి నుండి విద్యుత్ దీపాలతో అలంకరించిన గుర్రాల బండిలో గందోత్సవం ప్రారంభమై గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా తిరిగి రాత్రి 12 గంటలకు గుట్ట మీద ఉన్న సైదులు బాబా దర్గా వద్దకు చేరుకుంటుందని నిర్వాహకులు అనిత అనిత. తిరుపతయ్య. ఉష. వరుణ్ కుమార్. మౌనిక. వెంకటేష్ తెలిపారు. ఈ గందోత్సవం సందర్భంగా వివిధ గ్రామాల నుండి భజన కోలాట బృందాలు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ గందోత్సవానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి. ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని వారు తెలిపారు. శుక్రవారం నాడు జాతర జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు తమ తమ మొ క్కు లను తీసుకోవడం కోసం కందూర చేస్తారని అన్నారు. గందోత్సవంలో ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.

## ఈదమ్మ గుడికి గ్రిల్స్ వితరణ



**గోపాలపేట సూర్య:** గోపాలపేట మండల కేంద్రంలోని పెద్ద వడ్డెగేరి సమీపంలో ఉన్న ఈదమ్మ గుడికి గ్రామానికి చెందిన విద్యుత్ లైన్మెన్ పాషా ఇరువైపులా ఇనుప గ్రిల్స్ ను చేయించారు ఈ సందర్భంగా సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ మాట్లాడుతూ ఇలాంటి దాతలు ఇంకా ముందుకు వచ్చి గోపాల్పేట గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో బాలచంద్రయ్య ఓంకార్ రాములు మేస్త్రి బాబు శివుడు తదితరులున్నారు.

## జోరుగా కొనసాగుతున్న నామినేషన్లు : 36 నామినేషన్ల స్వీకరణ



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీ లో నామినేషన్ల స్వీకరణ గురువారం జోరుగా కొనసాగింది. బుధ గురు రెండు రోజులకు కలిపి 36 నామినేషన్ల స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీలో దరఖాస్తుల స్వీకరణకు నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది ఒక్కో కౌంటర్ కు రెండు ,మూడు వార్డులుగా స్వీకరణ కొనసాగుతుంది ప్రతి కౌంటర్ కు ఒక రిటర్నింగ్ అధికారిని ఏర్పాటు చేయడమైనది. 1 వార్డు నుండి 2,రెండో వార్డు నుంచి 4, మూడో వార్డు నుంచి 4 , ఐదు వార్డు నుంచి 3, ఆరో వార్డు నుంచి 6, ఏడో వార్డు నుంచి 2, ఎనిమిదో వార్డు నుంచి 5, తొమ్మిదో వార్డు నుంచి 4, పదో వార్డు నుంచి 4, మొత్తం 36 నామినేషన్లు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు నేడు చివరి తేదీ.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని అబుబాకర్ ఫంక్షన్ హాల్లో గురువారం బిఆర్ఎస్ పార్టీ మాజీ కోఆప్షన్ సభ్యులు ఖలీల్, మైనార్టీ నాయకులు కుద్దూస్ ఆధ్వర్యంలో 100 మంది మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్, టీపిసిసి అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని, అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు, రెండు సంవత్సరాలలో కల్వకుర్తి నియోజకవర్గానికి పదకొండు వందల కోట్ల పైచిలుకు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, అభివృద్ధికి మరింత పునాదులు వేసిన వాళ్లమవుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పార్టీ గెలుపు కోసం పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, రమాకాంత్ రెడ్డి, గోరేటి శ్రీను, ఎజాస్, శాన్వాజ్ ఖాన్, మక్బూల్, భూపతిరెడ్డి, వెంకటయ్య గౌడ్, రేష్మ బేగం, రాహుల్, రామ్ పర్వతాలు, వెంకటేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

# బీడీ యజమాన్యానికి కార్మిక సంఘాల సమ్మె నోటీస్



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని డిమాండ్‌తో ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సమ్మె సందర్భంగా గురువారం కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వస్తాద్ బీడీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు దేవదానం, వేణుగోపాల్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లతోపాటు విద్యుత్ సవరణ చట్టం- 2025 ఉపసంహరించుకోవాలని, పేదలకు పని కల్పిస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు కనీస వేతన జీవోను సవరించి పెంచిన వేతనాల గెజిట్ వెంటనే అమలు చేయాలన్నారు. 1000 బీడీలకు రూ.600 కూలీ పెంచాలని వారు డిమాండ్ చేశారు. పీఎఫ్ తప్పులను సరిచేసి ఈఎస్ఐ, ఆరోగ్య బీమా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నేతలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపయోగకరమైన క్యాలెండర్ ఆవిష్కరణ

### - ఘనంగా జాతీయ వార్త పత్రిక దినోత్సవం మండల విద్యాధికారి పి మురళీకృష్ణ





**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** మండల పరిధిలోని లాల్ కోట గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లాస్మేట్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ జాతీయ వార్తాపత్రిక దినోత్సవం నిర్వహించడం జరిగింది. భాగంగా సబ్బాధ్యక్షులు పి మురళీ కృష్ణ ఎంఈఓ వ్యవహారిం చారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలు మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది గెలుపొందిన విద్యార్థులకు క్లాస్మేట్ క్లబ్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల సంయుక్తంగా నగదు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అదే విధంగా 365 రోజుల ప్రతి రోజు ఒక కార్యక్రమా న్ని విధ్యార్థులకు ఉపయోగకరమైన క్యాలెండర్‌ని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం అయినా పి మురళీకృష్ణ క్లాస్మేట్ క్లబ్‌ఫౌండర్ ప్రెసిడెంట్ అయిన వి రాఘవేందర్ క్లాస్మేట్ క్లబ్ స్టేట్ ప్రెసిడెంట్ అయిన వై పరమేశ్వర్ స్టేట్ సెక్రటరీ అయినా శకెపి ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఈరోజు నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న పాల్గొన్న అందరూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి నామినేషన్ దాఖలు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీ 10 వార్డులలో బుధ గురు రెండు రోజులు నామినేషన్ల స్వీకరణ కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ ఇదివరకు ఎవరికీ బీఫారాలు ఇవ్వలేదు, అయినప్పటికీ ఆత్రుత పోటీలో ఉండాలనే ఆకాంక్షతో కొద్దిమంది నామినేషన్ వేయడం జరిగింది. వారిలో రెండో వార్డు నుంచి నల్లగొండ శ్రీనివాసులు, 8వ వార్డు నుండి దివాంజి లక్ష్మి, మూడవ వార్డు నుండి కే రాజేశ్వరమ్మ 6వ వార్డు నుంచి మోట్లంపల్లి రాజు,9 వార్డు నుండి సద్దల తులసి వెంకట రాములు,6 వ నుండి రమేష్ వేయడం జరిగింది. మరికొందరు ఆశావాహులు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

## 40వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సిబీ శ్రీపూజిత



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 40వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సీబీ శ్రీపూజిత గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తన తండ్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్‌తో కలిసి ఆమె కార్పొరేషన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజా పాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వినోద్, ప్రవీణ్ కుమార్, శ్యామ్, డానియల్, సురేష్, మోహన్, శోభన్, తేజ, జయ సూర్య, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీ రామచంద్రానగర్ 09వ వార్డు అభ్యర్థిగా బోయ రామకృష్ణ అధికారికంగా నామినేషన్



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ర్యాలీగా బయలు దేరి మున్సిపాలిటీ కార్యాలయంలోఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. అభ్యర్థులు మాట్లాడుతూ, వార్డు అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కృషిచేస్తానని హామీఇచ్చారు. అలాగే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వార్డు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు ప్రకటించారు.

## ఎస్‌జిటియు క్యాలండర్ ఆవిష్కరణ



**వంగూరు సూర్యన్యూస్:** మండలకేంద్రంలో గురువారం ఎంఈఓ మురళీమోహనచార్యులు కాంప్లెక్స్ ఎవీ సుధారాణి చేతుల మీదుగా సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ క్యాలండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగాఎస్ జిటియు మండల అధ్యక్షులు హరికృష్ణ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల సమస్యలు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఎస్ జిటిలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు పెండింగ్ బిల్లులు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో ఎస్ జి టి యు సంఘ నాయకులు ఉపాధ్యాయులు శ్రీకాంత్ భాస్కర్ కోటేశ్వరరావు,కిరణ్ శివ కుమార్ పద్మ జ్యోత్స్న ఆయేషా వసంత అపర్ణ భాస్కర్ శ్యామ్ ప్రశాంత్ శివ ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నందరాం గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- జిల్లా విద్యుత్ శాఖ అధికారులు
- గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ హరి సింగ్ నాయక్





**బాలానగర్ సూర్య :** నందరాం గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని విద్యుత్‌శాఖ జిల్లా అధికారులు బాలస్వామి, జజు, భీమా నాయక్, ాజు, చంద్రమౌళి, ఐజుజు/జడ్చర్ల , నవీన్ కుమార్,ాఐజు/రాజాపూర్, చంద్రశేఖర్,ాజు మరియు సిబ్బంది నశీదారం గ్రామంలో లో వోల్టేజి, లూస్ లైన్లు, లో లెవెల్ దిమ్మెల సరి చేయుట, మరియు ఇతర విద్యుత్ సమస్యలు వార్డులలో తిరిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ హరి సింగ్, ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు ప్రజల సమక్షంలో గ్రామ సభలో కూడా పాల్గొని గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలు వాటిని కూడా త్వరగా పూర్తి చేయయాలని నందరాం గ్రామ సర్పంచ్ హరి సింగ్ నాయక్ కోరారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ అంతరాయం లేకుండా రైతులకు మరియు గృహలక్ష్మి కింద లబ్ధిదారులకు ఉచితంగా విద్యుత్ని అందిస్తున్నారని తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు.

# అడవుల పరిరక్షణ వన్య ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జయదేవ్
- అడవికి నిప్పు పెట్టడం చట్ట విరుద్ధం
- వ్యవసాయ పొలాల్లో అక్రమ ఉచ్చులు, కరెంట్ తీగలు ఏర్పాటు చేయడం నేరం
- వన్యప్రాణుల కదలిక నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఎండి ఖాదర్ పాషా, శివాజీ





**లింగాల, సూర్యన్యూస్:** అడవులను పరిరక్షించడంతోపాటు వాన్నే ప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జయదేవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చెన్నంపల్లి పద్మనపల్లి గ్రామాలలో ఫారెస్ట్ ఫైర్, వన్యప్రాణుల సంరక్షణ, వన్యప్రాణి చట్టం 1972పై అటవీశాఖ ఆధ్వర్యంలో విస్తృతస్థాయిఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు అటవీ సంరక్షణ, వన్యప్రాణుల భద్రత, ప్రజల సురక్షిత జీవనం అంశాలపై డిఆర్ఓ జయదేవ్, బీట్ ఆఫీసర్లు ఖాదర్‌బాషా, శివాజీలు సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవిలో నిప్పు (ఫారెస్ట్ ఫైర్) అంటే అడవిలో నిప్పు అంటించడం వల్ల కలిగే తీవ్ర నష్టాలను వివరించారు. అడవిలో నిప్పు కారణంగా విలువైన అటవీ సంపద నాశనం కావడం, వన్యప్రాణులు ప్రాణాపాయ స్థితిలో పడటం, జీవ వైవిధ్యం దెబ్బతినడం జరుగుతుందని తెలిపారు.అలాగే అడవిలో నిప్పు కారణంగా వన్యప్రాణులు అటవీ ప్రాంతాల నుండి బయటకు వచ్చి గ్రామాలు మరియు వ్యవసాయ పొలాల వైపు రావడం జరుగుతుందని, దీని వల్ల మానవ--వన్యప్రాణి సంఘర్షణలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అడవికి నిప్పు అంటించడం పూర్తిగా చట్టవిరుద్ధమని, అట్టి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా తెలిపారు.వ్యవసాయ పొలాల్లో ముచ్చులు (ఉచ్చులు) లేదా కరెంటు తీగలు ఏర్పాటు చేయడం తీవ్రమైన నేరమని అధికారులు వివరించారు. ఈ విధమైన చర్యల వల్ల వన్యప్రాణులతో పాటు మనుషులకూ ప్రాణహాని కలిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి అక్రమ చర్యలకు పాల్పడితే వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వన్యప్రాణుల కదలికల నేపథ్యంలో ప్రజల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇటీవలి కాలంలో పులి వంటి వన్యప్రాణులు అటవీ ప్రాంతాల నుంచి మైదాన ప్రాంతాలకు రావడానికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో, ప్రజలు ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాత్రి వేళల్లో వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ఒంటరిగా లేదా ఒకరిద్దరిగా కాకుండా, ఎక్కువ మంది కలిసి వెళ్లాలని సూచించారు. దీని వల్ల ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.అడవి పరిసర ప్రాంతాల్లో ఆవులు, గొర్రెలు, మేకలు వంటి పశు వులను ఉంచకూడదని, వన్యప్రాణులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో పశు వులను ఉంచితే అవి వేటకు గురయ్యే అవకాశం ఉందని వివరించారు. కావున పశువులను వ్యవసాయ పొలాల్లో లేదా అడవి సమీపంలో ఉంచరాదని గ్రామస్తులకు సూచించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 గురించి వివరిస్తూ వన్యప్రాణులను హింసించడం, వేటాడటం, వాటి నివాసాలను నాశనం చేయడం, అక్రమంగా అటవీ వనరులను వినియోగించడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలని, వాటికి కఠిన శిక్షలు మరియు జరిమానాలు ఉంటాయని అధికారులు తెలిపారు.శివరాత్రి సందర్భంగా శివస్వాములు అడవి మార్గాల ద్వారా ప్రయాణించడానికి అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. అడవిలోకి ప్రవేశించడానికి ఎలాంటి పర్మిషన్ లేదని, వెళ్లాలనుకునే వారు రోడ్డు మార్గం ద్వారా మాత్రమే, మన్ననూరు వైపు నుంచి ప్రయాణించవచ్చని తెలిపారు. అటవీ మార్గాలు వన్యప్రాణులకు ప్రమాదకరమైనవని, ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అటవీ సంపద మరియు వన్యప్రాణుల సంరక్షణలో గ్రామ ప్రజల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. అటవీ నిబంధనలు పాటించడం ద్వారా మాత్రమే వన్యప్రాణులను రక్షించడంతో పాటు గ్రామ ప్రజల భద్రతను కూడా కాపాడుకోవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో చెన్నంపల్లి సర్పంచ్ నేనావత్ లలిత చిరంజీవి, పద్మన్న పల్లి సర్పంచ్ నేనావత్ శంకర్ బీట్ ఆఫీసర్లు ఖాదర్ పాషా, శివాజీ, బేస్ క్యాంప్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్‌ను తనిఖీ చేసిన ఎక్సైజ్ ఎస్సై శిరీష

**కృష్ణ సూర్యన్యూస్:** మండలంలోని టై రోడ్డు సమీపంలోని ఉన్న గురు రాఘవేంద్ర వైన్ షాప్ ను గురువారం ఎక్సైజ్ శాఖ ఎస్సై శిరీష అధ్వర్యంలో వైన్ షాప్ లో తనిఖీ లు చేశారు. ఆనంతరం షాప్ లో నిల్వ ఉన్న మద్యాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి, ఎటువంటి కల్తి మద్యం లేదని నిర్ధారించి స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు బుధవారం ఒక కార్టన్ బీరు కొనుగోలు చేసి తీసుకెళ్లిన అనంతరం, అందులోని రెండు బీర్ బాటిళ్లలో కల్తీ జరిగిందని తమ దృష్టికి వచ్చిన విషయంపై ఎక్సైజ్ అధికారులు వైన్ షాప్‌లో ఉన్న మొత్తం స్టాక్‌పై పూర్తిస్థాయిలో తనిఖీ నిర్వహించమన్నారు. ఈ తనిఖీలలో ఏ మద్యం బాటీల్లో కల్తీ జరిగినట్లు ఎలాంటి ఆధారాలు ,ఆనవాళ్లు లభించలేదన్నారు. వైన్ షాప్‌లలో కల్తీ మద్యం విక్రయానికి అనుమతి లేదని ఒకవేళ కల్తీ మద్యం విక్రయించినట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని అవసరమైతే సంబంధిత వైన్ షాప్ లైసెన్స్‌ను రద్దు చేస్తామని ఎక్సైజ్ ఎస్సై శిరీష హెచ్చరించారు.





కాబట్టి వైన్ షాప్ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ తనిఖీలో ఎక్సైజ్ ఎస్సై నేహా, ఎక్సైజ్ సిబ్బంది కృష్ణవేణి, సురేష్, నరేష్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖోఖో క్రీడలకు నలభై మంది బాల బాలికలు ఎంపిక



**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుండి 20 వరకు నారాయణపేట్ జిల్లా స్టేడియం గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ 35వ ఖో ఖో బాల బాలికల పోటీలలో ,33 జిల్లాలు పాల్గొని, వారు ప్రదర్శించిన క్రీడా నైపుణ్యతను బట్టి 40 మంది బాలబాలికలను జాతీయస్థాయి క్రీడలకుఎంపిక చేసి, వారికి ఈ నెల 22 నుండి 28 వరకు మక్తల్ మండలం, కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జాతీయస్థాయి ఖో ఖో క్రీడలకు ఎంపికైన 40 మంది బాలబాలికలకు తెలంగాణ ఖో ఖో సబ్ జూనియర్ జట్లకు ఖో-ఖో కోచింగ్ క్యాంపు కర్ని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కోచ్ బి .రూప, జిహెచ్ఎం వెంకటయ్య అద్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఖోఖో కోచింగ్ క్యాంపులో పాల్గొన్న 40 మంది క్రీడాకారులకు మంచి పౌష్టికాహారము అందించి, ఖో ఖో కోచులు వి. తిరుమల్, ఎన్. శివకృష్ణ ,బి.రూప క్రీడలలో మెరుగైన శిక్షణ ఇవ్వడం జరిగింది అని కోచ్ బి.రూప తెలిపారు. ఈనెల 28న ఉమ్మడి మహబూబానగర్ ఖో ఖో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి.ఏ.విలియమ్స్ , నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం వివిధ జిల్లాల నుండి వచ్చిన 40 మంది క్రీడాకారులను పరిచయం చేసుకొని జాతీయస్థాయి క్రీడలలో రాణించి విజయం సాధించాలని వారు తెలిపారు. ఖో ఖో కోచ్లను ఘనంగా సన్మానించి అభినందించారు.జాతీయస్థాయి ఖో ఖో క్రీడలు ఈనెల 31 నుండి ఫిబ్రవరి 4 వరకు హర్యాన రాష్ట్ర కురుక్షేత్రంలో జరుగు క్రీడలలో పాల్గొంటారని బి.రూప తెలిపారు. ఈనెల 29న తెలంగాణ ఖో ఖో జట్లు హర్యానాకు తరలి వెళ్ళినాయి.తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా దుస్తులను లావణ్య సీనియర్ ఖో -ఖో క్రీడాకారిణి , ట్రాక్ సూట్స్ ను ఎ. స్వరాన్ రాజ్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ తెలంగాణ సెక్రటేరియట్, 30 మంది క్రీడాకారులకు మ్యాట్ షూస్ ను హర్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు హర్షవర్ధన్ రెడ్డి కర్ని,రవాణా ఖర్చులకు రిటైర్డ్ ప్రిన్సిపాల్ బాబుల్ రెడ్డి కర్ని రూ. 10,116/- లు అందించి నట్లు బి.రూప తెలుపుతూ, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజారోగ్య రక్షణలో రాజీ పడొద్దు

**- జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌లో టీకాల నిల్వలు, పంపిణీ వ్యవస్థపై డీఎంహెచ్ఓ ఆకస్మిక పరిశీలన**

**- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్**



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** జిల్లాలో ప్రజలకు, ముఖ్యంగా మాతాశిశువులకు అందించే టీకాల కార్యక్రమంలో ఎటువంటి లోపాలకు తావు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (ఐవీడయా) డాక్టర్ రవి కుమార్ నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌ను సందర్శించి, టీకాల నిల్వలు, కోల్డ్ చైన్ నిర్వహణ, పంపిణీ విధానం, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. టీకాల కొరత తలెత్తకుండా ముందస్తుగా ఇండెంట్లు పంపాలని, అత్యవసర అవసరాల కోసం తగిన నిల్వలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు వంద శాతం వ్యాక్సినేషన్ సాధించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ సురేష్ కుమార్, కళ్యాణ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** విద్యారంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ, గత ఐదు సంవత్సరాలుగా ఎస్సెస్సీ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హిందీ ఉపాధ్యాయులు ఎండి. మన్సూర్ (ఎస్.ఏ--హిందీ) గారికి జిల్లా స్థాయి ఉత్తమ సేవా అవార్డును ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్ అవార్డును అందజేశారు. విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తూ, పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించడం, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపడం, సాయంకాలపు తరగతుల సమయంలో తన స్వంత ఖర్చులతో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయడం వంటి సేవలు అందించినందుకు ఈ గౌరవం దక్కిందని అధికారులు తెలిపారు. అలాగే ప్రతి విద్యా సంవత్సరంలో సెలవులు వాడుకోకుండా నిరంతరం పాఠశాలకు హాజరై నిబద్ధతతో విద్యాబోధన చేయడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి.టి.ఎస్ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీను, అలాగే సంఘ నాయకులు ఎండి. బురాన్, రూపులా నాయక్, సాజిద్, బొమ్మసాని శ్రీనివాసులు, రాజు నాయక్, కిషోర్, తగిళ్ళ శ్రీనివాసులు, రాకేష్, రవి, రహీం, లక్ష్మయ్య, సుదర్శన్, విష్ణు, బాలస్వామి తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతను అభినందించారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు.

**- పెండింగ్లో ఉన్న చలాన్లను వెంటనే చెల్లిచ్చే విధంగా చర్యలు. - ఎస్సై హిమబిందు**



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపురం మండలం వెంకటాపూర్ గ్రామ సమీపంలో కొల్లాపూర్ రహదారిపై గురువారం సాయంత్రం సమయం లో హిమబిందు వాహనాల తనిఖీలను నిర్వహించడం జరిగింది. హెల్మెట్ లేని వారిపై, మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై ఎస్సై కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై హిమబిందు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి వారి ప్రాణాలను కాపాడుకోవాలని ఆమె అన్నారు. మద్యం తాగి వాహనాలను నడపడం వలన రోడ్లపై వెళ్లి అమాయకమైన ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె అన్నారు. పెండింగ్లో ఉన్న చలాన్లను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. క్రాస్ రోడ్ల దగ్గర మల్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వాహనాలను అధిక వేగాలతో నడప రాదని,18 సంవత్సరాలు నిండినవారు మాత్రమే లైసెన్స్ తో వాహనాలను నడపాలని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హిమబిందుతోపాటుగా పారి సిబ్బంది పాల్గొన్నారు.

## శనగకుంట నీరు బయటకు పంపే పైప్ లైన్ వేస్తున్న అడ్డగించిన యువకులు

**- రెండు గ్రామాల మధ్యన ఘర్షణ**





**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు వలపట్ల గ్రామ చెరువు అయిన సెనగకుంట నుండి నీటిని బయటికి పంపేందుకు జెసిబి తో పైప్ లైన్ వేసేందుకు కేంద్రం నిధులు 1.75 లక్షలు మంజూరు కావడంతో పనులు చేపడుతున్నారు ఈ క్రమంలో దిగువన ఉన్న లింగోటం గ్రామ యువకులు అడ్డుకున్న నేపథ్యంలో ఘర్షణ మొదలైంది సనగకుంట నీరు తో పాటు డ్రైనేజీ నీరు తమ పంట పొలాల్లోకి వస్తుందని కలుషిత నీరు రావడం వల్ల బోర్లో నీరు కలుషితమవుతుందని గురువారం గ్రామస్థులు అడుగుతున్నారు. రెండు గ్రామాల్లో యువకులకు మాట మాట పెరిగి తోపులాటకు దిగారు దీంతో వలపట్లకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. ఆనంద్కు కౌన్సిలర్ అంతటి శివలు కిందపడి స్వల్ప గాయాలయ్యాయి. అలాగే అంతటి శివ ను అచ్చంపేట మార్కెట్ చైర్మన్ భర్త అంతటి మల్లేష్ లను గల్ల పట్టి తోసేశారు అని అన్నారు. రెండు గ్రామాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. కలుషిత నేటితో చెరువు నీరు కలుసిత మవుతుందని, పైనుండి మున్సిపాలిటీ డ్రైనేజీ ఏర్పాటు చేసి నీరు వదులుతే దిగువన ఉన్న లింగోటం చెరువు లోకి నీరు చేరి చెరువు కలుషితనీరు కలుస్తది నీరు బోరు లో ప్రవేశిస్తుందని, 1200 మంది ఉన్న లింగోటం గ్రామంలో నీరు కలుషితమై రోగాలు ప్రభలే ప్రమాదం ఉందని లింగోటం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి పోలీసులు ఉప్పునూతల, అచ్చంపేట, ఎస్సైలు చేరుకుని అభివృద్ధి పనులకు ఎవరు అడ్డం వచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అందరినీ హెచ్చరించి,శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్‌కు ఉక్కుపాదం

**- "రోడ్డుపై రెచ్చిపోతే చట్టం తాట తీస్తుంది: ఎస్సై హిమబిందు"**

**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** మద్యం తాగి వాహనాలు నడిపి రోడ్లపై ప్రాణాలతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హిమబిందు స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. శ్రీరంగాపురం మండలం వెంకటాపూర్ గ్రామ సమీపంలోని కొల్లాపూర్ రహదారిపై గురువారం సాయంత్రం నిర్వహించిన ఆకస్మిక వాహనాల తనిఖీల్లో చట్టం ఉల్లంఘించిన వాహనదారులపై ఉక్కుపాదం మోపారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన వారు, మద్యం సేవించి స్టీరింగ్ పట్టిన వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. నిబంధనలు తుంగలో తొక్కితే ఇకపై ఎలాంటి ఉపేక్ష ఉండదని పోలీసులు స్పష్టం చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న చలాన్లను అక్కడికక్కడే చెల్లించేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సై హిమబిందు మాట్లాడుతూ..మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం అనేది హత్యకు సమానమైన నేరం. ఒకరి నిర్లక్ష్యం వల్ల ఎందరో అమాయకుల ప్రాణాలు పోతున్నాయి. రోడ్డు భద్రత విషయంలో చట్టం రాజీపడదు, అని ఘాటుగా హెచ్చరించారు. క్రాస్ రోడ్ల వద్ద మలుపులు తిరుగుతున్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అధిక వేగంతో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే చెల్లుబాటు అయ్యే లైసెన్స్‌తో వాహనాలు నడపాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో ఎస్సై హిమబిందుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. రోడ్లపై అల్లరి, అక్రమాలకు పాల్పడితే చట్టం చేతులు కట్టుకుని కూర్చోదని పోలీసులు మరోసారి స్పష్టం చేశారు.

## కంబాలాపూర్‌లో ఎరువులు, విత్తనాల దుకాలలో తనిఖీ

**- పలు ఎరువుల దుకాణాలలో వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలన**

**- ఫర్టిలైజర్ యాప్ నుంచే యూరియాని బుక్ చేసుకోవాలి**

**- యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు**

**- ఎంఏఓ హైమావతి**



**శ్రీరంగాపూర్ సూర్యన్యూస్:** శ్రీరంగాపురం మండలంలోని కమలాపూర్ గ్రామంలో పలు ఫర్టిలైజర్స్ షాపులని వ్యవసాయ అధికారి హైమావతి ఆకస్మిత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె శ్రీ కృష్ణ ఫర్టిలైజర్ దుకాణంలో నిల్వఉంచిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులపై లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్, బిల్లుల నిర్వహణను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్స్ మాత్రమే విక్రయించాలని ప్రభుత్వం నిలిపివేసినటువంటి గ్లైసిల్ లాంటి గడ్డి మందులను అమ్మ రాదని అమ్మినట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకోవలసి వస్తుందని స్పష్టంగా సూచించారు. అలాగే గడువు ముగిసిన విత్తనాలు, నకిలీ ఉత్పత్తుల విక్రయం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని దుకాణ నిర్వాహకులకు ఆదేశించారు. ఫర్టిలైజర్ యాప్ నుంచి యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని సకాలంలో రైతులకు యూరియాను అందుబాటులో ఉంచుతామని ఆమె అన్నారు. యూరియా అవసరమున్న రైతులు ఫోన్లలో ఫర్టిలైజర్ యాప్ నుంచి బుక్ చేసుకోవాలని ఎకరానికి ఒక యూరియా బస్తాని మాత్రమే మూడు దఫలుగా ఇవ్వడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు. ఎకరానికి 25 నుంచి 30 కేజీల లోపు యూరియాని మాత్రమే రైతులు వాడాలని,అధిక మోతాదులో యూరియాని వాడితే పంట పొలాలు చౌడు పొలం గా మారి సరైన పంటని రైతుకు అందించలేవని ఆమె తెలియజేశారు. యూరియా కోసం వచ్చిన రైతులకి పరిస్థితులను బట్టి ఫెర్టిలైజర్ షాపుల ముందు టెంట్ హౌస్ ని ఏర్పాటు చేసి త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని దుకాణదారులకి తెలియజేశారు. ఎకరానికి ఒక బస్తా యూనియన్ మాత్రమే ఇవ్వాలని పొలానికి సంబంధిత పాస్ బుక్, ఆధార్ కార్డ్ జిరాక్స్ లను పొందుపరచుకొని ఈపాస్ మిషన్లో వెంటనే విక్రయించినటువంటి యూరియా బస్తాలని, ఎరువులని వెంటనే పొందుపరచాల ఆమె తెలియజేశారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా ఈ తరహా తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి హైమావతి హెచ్చరించారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు వద్దు - ఎస్ఎఫ్ఐ వినతి




**పాలమూరు సూర్య న్యూస్:** ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్ష కేంద్రంలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆలోచన మానుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం డి ఐ ఈ ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సాయి, ఈశ్వర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదీనుండి జరగబోతున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్ష కేంద్రలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు విద్యార్థుల నైపుణ్యాలు, అవగాహన, ఆత్మవిశ్వాసం ఆధారంగా నిర్వహించాలన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల విద్యార్థుల్లో భయం ఒత్తిడి పెరుగుతుందని, పరీక్ష వాతావరణం సహజంగా లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేజీబీవీలు కళాశాలలో ల్యాబ్స్ సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం సరైన వసతులు కల్పించకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదని తెలిపారు. కళాశాలలో నెలకొన్న సమస్యలపై పలుమార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు.పరీక్ష సమయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి విద్యార్థులను ఇబ్బందుల పాలు చేయొద్దని కోరారు.ఐఏఎస్, ఐపీఎస్ , ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకే సీసీ కెమెరాలు పెట్టరని గుర్తు చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని, లేదంటే ఆందోళన నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నందు, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్, నాయకులు శ్రీను, ఉమేర్, అవజ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామ నివాసి అయిన దేవరపాగ రాములు తండ్రి చంద్రయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం వారి దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల రాములు, కాళ్ల లింగయ్య, దేవరపాగ కురుమయ్య, బేబీని రేనయ్య, సాంబశివుడు కలిసి వారికి తోచినంత కలిపి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## 31న లింగాలలో మండల స్థాయి సీఎం కప్పు టోర్నమెంట్

**లింగాల, సూర్య న్యూస్:** క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ మండల స్థాయి గవర్నమెంట్ ఈనెల 31న లింగాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ బషీర్ అహ్మద్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లస్టర్ స్థాయి నుండి మండలానికి ఫార్వర్డ్ చేసిన లింగాల మండలంలోని ఇప్పటివరకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు పాల్గొని లింగాల మండల సియం కప్ ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఆన్లైన్లో నమోదు చేసుకున్న పత్రాలను పాఠశాల ప్రాంగణమునకు వచ్చేటప్పుడు వెంట తెచ్చుకోవాలని క్రీడాకారులకు సూచించారు.

## 108 అంబులెన్స్ ని ఆకస్మిక తనిఖీ



**వెల్దండ సూర్యన్యూస్:** 108 అంబులెన్స్ని నాగర్కర్నూల్ జిల్లా కోఆర్డినేటర్ ఈవీఎం ఈ. శ్రీనివాస్. ఆడిటింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు. గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అంబులెన్స్ లో ఉన్న పరికరాలు. నిర్వహణ. మందుల లభ్యత. ఆక్సిజన్ నిల్వలను పరిశీలించడంతోపాటు నెలవారి కేసుల సగటుపై ఆరా తీశారు. అదేవిధంగా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ శత గాత్రులను. గోల్డెన్ అవర్లో ఆసుపత్రులకు చేర్చాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వేక్తిని పరామర్శించిన ధ్యాప నిఖిల్ రెడ్డి



**ఊర్కొండ, సూర్యన్యూస్:** మండలంలోని ఊర్కొండ పేట గ్రామానికి చెందిన పోస్ట్ మ్యాన్ నయిమ్ ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం మాదారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి నయిమ్ను పరామర్శించి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. వారి వెంట నయీమ్ సోదరుడు అలీం మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, నాయకులు వహీద్, మనోహర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సాయివర్షిణికి బ్లాక్ బెల్ట్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని సిద్ధార్థ స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న సాయివర్షిణి బ్లాక్ బెల్ట్ ను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రూపవతి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో మాస్టర్ సయ్యద్ ఆశ్వాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో సాయివర్షిణి సత్తా చాటి బ్లాక్ బెల్ట్ కైవసం చేసుకుంది. సాయివర్షిణికి రూరల్ సీఐ గాంధీ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని అభినందిస్తూ బ్లాక్ బెల్ట్ ను అందజేశారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన పలువురు ప్రముఖులు సంతోషం వ్యక్తం చేస్తూ సాయివర్షిణికి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మానవసేవే మాధవసేవ యూత్



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన నాగుల నాగన్న గురువారం మృతి చెందడంతో అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మానవసేవే మాధవ సేవ యూత్ సభ్యులు నాగుల నాగన్న మృతదేహానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు రూ. 5000 లు ఆర్థిక సాయం అందించారు. కాగా గత కొంతకాలంగా గ్రామంలో నిరుపేదలు ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి మానవసేవే మాధవసేవ యూత్ సభ్యులు అండగా నిలవడంతో గ్రామస్తులు యువకులను అభినందించారు.

## జిల్లా పశువైద్య పశు సంవర్ధక శాఖ సహకారంతో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు చికిత్స శిబిరం



**మద్దూరు సూర్య న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండలం నిడ్జింతలో పాడి పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలని ఈ కార్యక్రమంలో రజిత శ్రీనివాస్ రెడ్డి, కోరారు. పశువులలో గర్భకోశ సంబంధిత వ్యాధులు,పాల ఉత్పత్తి పెరుగుదల.కృత్రిమ గర్భధారణపై రైతులకు డా.శ్రీనివాస్ గారు అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కృష్ణ రెడ్డి ,విజయ్ కుమార్,శ్రీనివాస్ డాక్టర్ మధుసూదన్ గౌడ్ ఈవో డాక్టర్ సవిత డాక్టర్ విశాల వి ఏ దేవేందర్ సూపర్వైజర్ విజయ్ కుమార్ గోపాల మిత్రులు, వేంకట్, రామ్ చెందర్,మల్లేష్ ,రమేష్ గ్రామ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన నాగుల నాగన్న గురువారం ఉదయం మృతి చెందడంతో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ఆర్థిక సహాయాన్ని పంపించారు. స్థానిక నాయకులు నాగుల నాగన్న మృతదేహానికి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అతివేగంతో వాహనాలు నడపరాదు అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అతివేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకొని కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చకూడదని అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ వాహనదారులను కోరారు. గురువారం అడ్డాకుల మండల పరిధిలోని శాఖాపూర్ టోల్ ప్లాజా దగ్గర 37వ జాతీయ రోడ్డు భద్రత మాసంలో 23వ రోజు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. జాతీయ రహదారి భద్రత నియమ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ విధిగా ధరించాలని, మద్యం సేవించరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, అధికలోడుతో ప్రయాణం చేయవద్దని, రాంగ్రూట్ ప్రయాణం సురక్షితం కాదని, వాహనదారులకు సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండి ఇతరులకు కూడా అవగాహన కలిగించాలని కోరారు. కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కారు నడిపే వారికి సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదాలు నివారించాలని తెలుపుతూ ప్రతిజ్ఞ చేయించారు. రాజేశ్వర్ రావు, సేఫ్టీ ఇంచార్జీ రఘునందన్ గౌడ్, షిఫ్ట్ ఇంచార్జీ సురేందర్ రెడ్డి, రూట్ సిబ్బంది, వాహన దారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండలంలోని యన్మనగండ్ల గ్రామానికి చెందిన విజయలక్ష్మికి సీఎంసహాయనిధి నుంచి రూ.59వేలు మంజూ రయ్యాయి. మంజూరైన చెక్కును ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం గ్రామ నాయకులు చెక్కును లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్రెడ్డి, లక్ష్మయ్య, హమీద్, బాలయ్య, రాజు, రామస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దుదుటపల్లిలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలోని తొడూరుపల్లి గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు పశు వైద్య మరియు పశుసంవత్సరాల శాఖ జిల్లా పశు గ్రాసాభివృద్ధి సంఘం మహబూబ్నగర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ శిబిరంలో స్థానిక పశు వైద్య అధికారి డాక్టర్ సురేష్ పాల్గొని పాడిపశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులపై చికిత్సలు అందించారు అలాగే పశువుల ఆరోగ్య ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా హిమాలయ ఎల్లంకో మ్యాన్ కోడ్ కంపెనీల ప్రతినిధులు శ్రీశైలం మల్లికార్జున కంపెనీలకు సంబంధించిన ఉత్పత్తులను పాడి రైతులకు ఉచితంగా పంపిణీ చేసి వాటి ఉపయోగాలను వివరించారు ప్రత్యేకంగా దాని ద్వారా మెరుగైన పశుసంవర్ధక లాభాలు సాధించే విధంగా పశు వైద్యాధికారులు రైతులకు వివరించారు స్థానిక పాడి రైతులు పెద్ద ఎత్తున పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో రైతులు శేఖర్ రెడ్డి కొత్త కాపు వెంకటేశ్వర్ రెడ్డి విజయ రెడ్డి జమ్ములు దాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరిగితే కానీ పట్టదా



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రము నుండి కర్నూలు కు వెళ్లేందుకు ఒకే ఒక బస్సుమాత్రమే ఉండటంతో ప్రయాణీకులు పరిమితికి మించి55మంది కి సుమారు 150మంది ఎక్కడం వలన ప్రయాణీకులు చాల ఇబ్బంది గురౌతున్నారు ఇలా పరిమితికి మించి ఎక్కడం వలన బస్సు ప్రమాదం జరిగే అవకాశం ఉందని బస్సుల సంఖ్యను పెంచమని అధికారులకు వినతి పత్రాలు ఎన్ని సార్లు ఇచ్చినా ఫలితం లేకపోయింది ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సుల సంఖ్యను పెంచి ఈ రూట్లో నడిపించగలరని ప్రజలు కోరుకుంటున్నారు.

## వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా చదవాలి

### - జిల్లా విద్యాధికారి గోవిందరాజులు



**కోస్గి, సూర్య న్యూస్:** పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు విద్యార్థులకు సూచించారు. గురువారం కోస్గి మండలంలోని సర్జఖాన్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో బోధనవిషయాలపై అభిప్రాయాలను తెలుసుకుని, పాఠ్యాంశాలలో విద్యార్థులను పరీక్షించి, మంచి మార్కులను సాధించడానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకుని ప్రతిరోజు ఉదయము కాల్స్ చేస్తూ ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం ప్రత్యేక తరగతులను తీసుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం జిల్లా విద్యాధికారి గోవిందరాజులును పాఠశాల బృందము శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ నాయక్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ మూర్తి, ఉపాధ్యాయులు వినోజ్, నవీన్ కుమార్, నర్సిములు, సాయప్ప, ఆశప్ప, గంగావతి మరియు మాధవి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
30 జనవరి 2026

# కేసీఆర్ కీర్తిని దిగజార్చాలనే కుట్రలో భాగమే సిట్ నోటీసులు

## కేసీఆర్ పై సీట్ దర్యాప్తును ఖండించిన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల సూర్య న్యూస్:** ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,సీనియర్ నేత మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు వంటి నాయకులకు సిట్ నోటీసులు ఇచ్చి విచారణలు జరిపిన తర్వాత,ఇప్పుడు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడం కేవలం రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి, బీఆర్ఎస్ పార్టీని బలహీనపరచడానికి మాత్రమే అని బాసు హనుమంతు నాయుడు ఆరోపించారు. ఈ సందర్భంగా కేసీఆర్ పై సీట్ దర్యాప్తును ఖండిస్తూ ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ అభివృద్ధికి చేసిన అద్భుత కృషిని,రైతు సంక్షేమం,యువత ఉపాధి,మహిళల సాధికారత వంటి విప్లవాత్మక పథకాలను మరచిపోయి, కేవలం రాజకీయ ద్వేషంతో ఇలాంటి కేసులను రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు వైఖరిని ఖండిస్తున్నానన్నారు.ే కసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు,ప్రజల సంక్షేమానికి అంకితమైన నాయకుడు, ఆయనపై ఇలాంటి ఆరోపణలు, నోటీసులు పూర్తిగా రాజకీయ కుట్రలే అని స్పష్టంగా తెలుస్తుంది అని పేర్కొన్నారు.

# వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా 101 కొబ్బరికాయ కొట్టి ప్రత్యక్ష పూజలు నిర్వహించిన ర్యాలంపాడు పి ఎస్ ఆర్ యువసేన



**ధరూర్ సూర్య న్యూస్ :** మండలం మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొనీ ర్యాలంపాడ్ గ్రామం సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల రాయుడు స్వామి వారికి 101 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి ఇలాంటి పదవులు ఎన్నో అధిరోహించాలని ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి నర్సింహులు, రాజు, రంగన్న, నాగరాజు, నాయుడు, జనార్దన్, దివాకర్, పరుష, నవీన్, రాఘవేంద్ర, సాయన్న,మధు, వెంకటేష్, వీరన్న, గోవిందు మహానంది, పిఎస్ఆర్ యువ సేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపు - రూరల్ సీఐ గాంధీనాయక్



**పాలమూరు సూర్య న్యూస్:** కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపొందుతుందని రూరల్ సీఐ గాంధీనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మూయురీ పార్క్ లో గురువారం విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం విద్యార్థులు కరాటే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తీసుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ లో క్రీడల్లో రాణించాలని కోరారు. సీనియర్ కరాటే మాస్టర్ సయ్యద్ అశ్వాక్ మాట్లాడుతూ బెల్టు గ్రేడింగ్ పరీక్షలో విద్యార్థులు ప్రతిభచాటినట్లు తెలిపారు. నితీష్ చంద్ర, లక్షిత్, షానక్, సాయివర్షిణి, మహ్మద్ ఆర్హామ్, ఫరియ, శివరాజ్ బ్లాక్ బెల్ట్ లు సాధించినట్లు తెలిపారు. కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలకు సీనియర్ కరాటే మాస్టర్ ఇలియాస్ బిన్ సిద్ధిఖి ఎగ్జామినర్ గా వ్యవహరించారు.

# బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల మొదటి జాబితాను బి.ఆర్.ఎస్ పార్టీ



**గద్వాల సూర్య న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గద్వాల టౌన్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల మొదటి జాబితాను డా.ఆంజనేయులు గౌడ్,బాసు హనుమంతు నాయుడు,బిఎస్ కేశవ్ గార్లు అధికారకంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నడుస్తున్న రాజకీయం ఒకటైతే గద్వాలలో నడుస్తున్న రాజకీయం ఒకటి. గద్వాలలో కాంగ్రెస్,బిజెపి ఒకటే. పార్టీ గుర్తులు వేరు అయినప్పటికీ గద్వాల మున్సిపాలిటీలో పోటీచేసే అభ్యర్థుల గూడు కూడ ఒకటే.మూడు, నాలుగు సర్వే రిపోర్ట్ లలో 37 వార్డులు దీ=మా పార్టీ కైవసం చేసుకుంటున్నాం. క్రిష్ణమోహన్ రెడ్డి, భరతసింహారెడ్డి నిలబెడుతున్న అభ్యర్థుల ఆశలు గల్లంతు అవబోతున్నాయి. వాళ్ళ దగ్గర మూటలుండొచ్చు,ముఠాలు ఉండొచ్చు, మా దగ్గర అలాంటి వాళ్ళు లేరు అని అన్నారు. అందరం ఐక్యంగా ఉండి ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి, కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్దామని వారు పిలుపునిచ్చారు. గద్వాల మున్సిపాలిటీలోని వార్డ్ ల బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కష్టపడాలని సూచించారు. గద్వాల మున్సిపల్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేసి,కేసీఆర్,కేటీఆర్ కి బహుమతి ఇవ్వాలని అని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్‌ను ఇంటికి సాగనంపి, కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి తెలంగాణ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు.ఎమొదటి విడత అభ్యర్థుల జాబితా(17వార్డులు) 2(జనరల్ మహిళ)-కర్నూల్ దివ్య, 5(జనరల్)-చిన్న సంటెన్న, 8(బీసీ మహిళ)-జయమ్మ, 10(జనరల్ మహిళ)-చాంద్ బీ, 12(జనరల్ మహిళ)-లత, 14(జనరల్)-రాజ్ కుమార్, 16(జనరల్ మహిళ)-జీ. శశిరేఖ, 24(జనరల్)-రియాజ్, 27(ఎస్టీ)-విజయలక్ష్మి, 28(జనరల్)-కళావతి, 29(బీసీ జనరల్)-శ్రీనివాస్ రెడ్డి, 30(బీసీ జనరల్)-విజయకుమార్, 31(ఎస్సీ-మహిళ)-ప్రభావతి, 32(జనరల్ మహిళ)రేణుక, 33(బీసీ మహిళ)-స్వేత, 36(జనరల్ మహిళ)-సునీత, 37(బీసీ మహిళ)-మంజులా రాణి, ఈ కార్యక్రమంలో పటేల్ జనార్దన్ రెడ్డి,కోటేష్,బీచుపల్లి,యూసఫ్,శ్రీరాములు,ఎండి మాజ్,ముజీబ్,నరసింహులు,రవి మరియు టౌన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా జరగాలి

## - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి







**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రాన్ని కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించి, ఏర్పాట్లను గురువారం. రిటర్నింగ్ అధికారులు పబ్లిష్ చేసిన ఎన్నికల నోటీస్ ఫామ్ 1 పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ అనంతరం హెల్ప్ డెస్క్ లో నామినేషన్లు వేయడానికి వచ్చేవారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఓటర్ జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, స్వీకరించిన నామినేషన్లను ఎప్పటికప్పుడు టి-పోల్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసే వారికి సింబల్స్ ని చూపించాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన : అనంతరం పెబ్బేరులోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ సేకరణ మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. విశాల ప్రదేశంలో సులువుగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పటిష్టమైన బారికేడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ను స్వయంగా పరిశీలించి, భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలుయాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు మరియు ఇతర రెవెన్యూ, మున్సిపల్. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అగ్రికల్చర్ ఎక్స్పోజర్ విజిట్






**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం అగ్రికల్చర్ ఎక్స్పోజర్ విజిట్లో భాగంగా పాలెం లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చరిత్ర, వ్యవసాయ రంగంలో జరుగుతున్న పరిశోధనలు, రైతులకు ఉపయోగపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం క్షేత్ర పర్యటనలో భాగంగా అక్కడ సాగు చేస్తున్న వివిధ రకాల కొత్త వంగడాలు, పంటలపై చీడపీడల నియంత్రణ, సస్యరక్షణ పద్ధతులపై శాస్త్రవేత్తలు విద్యార్థులకు వివరించారు. వ్యవసాయ శాస్త్రం ప్రాముఖ్యతపై ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం విద్యార్థులకు లభించింది.అనంతరం విద్యార్థులు గుడిపల్లి మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సందర్శించారు. అక్కడ నీటి పంపింగ్ విధానం, ప్రాజెక్టు ద్వారా సాగునీటి సరఫరా వ్యవస్థపై అధికారుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్శన ద్వారా నీటి వనరుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్యాంసుందర్, అజ్మతుల్లా, లక్ష్మణ్, రాజవర్ధన్ రెడ్డి, కవిత, శ్రీలత, అంజన్ కుమార్, మహమూదా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు ఘన సన్మానం

## - "శ్రీరంగాపూర్‌లో ఎస్సై హిమబిందు, వ్యవసాయ అధికారి హైమావతికి శాలువాలతో సన్మానం"





**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఉత్తమ సేవలకుగాను అవార్డు పొందిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హిమబిందు ని, మండల వ్యవసాయ అధికారి హైమావతిని మండల కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు అందిస్తున్న సేవలు, విధి నిర్వహణలో చూపుతున్న నిబద్ధతకు గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్సై హిమబిందు చూపుతున్న క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె తీసుకుంటున్న చొరవ అభినందనీయమని తెలిపారు. అదే విధంగా వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం రైతులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేస్తూ, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న మండల వ్యవసాయ అధికారి హైమావతి సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తున్న అధికారులు ఇలాంటి నిజాయితీ గల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటే పాలన మరింత బలోపేతమవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా దృక్పథంతో ప్రజల కోసం పనిచేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిచర్ల శ్రీహరి రాజు, తెలుగు విష్ణు, రామచంద్రయ్య యాదవ్, బహుజన రమేష్, వార్డ్ మెంబర్ నవీద్, వార్డ్ మెంబర్ శేఖర్, బొక్కలయ్య, రామరాజు, అబ్దుల్ సమీర్, రాజవర్ధన్, ఆంజనేయులు, చంద్రశేఖర్, సంపత్ తదితర మండల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో సన్మానం పొందిన ఎస్సై హిమబిందు, వ్యవసాయ అధికారి హైమావతి నాయకులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.

## ఫిబ్రవరి 1న శ్రీ సత్య సాయిబాబా కవితా సంకలనం ఆవిష్కరణ
### - కవి సమ్మేళనం
### - తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ

**పాలమూరు సూర్య న్యూస్:** ఫిబ్రవరి 1న భగవాన్ శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవ కవితా సంకలనం ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించనున్నట్టు తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థఅధ్యక్ష కార్యదర్శులు రావూరి వనజ, జి.శాంతారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండు దగ్గరలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌భవనంలో ఉదయం 9 గంటలకు కవి సమ్మేళనం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ తెలుగుశాఖపూర్ అధ్యక్షులు ఆచార్య మసన చిన్నప్ప, గౌరవ అతిథులుగా ప్రముఖ కవి హర్ష నిష్ణాత బాబు దేవిదాస్, పరమార్థకవి వెల్దండ సత్యనారాయణ రావు విద్యావేత్త లక్ష్మణ్ గౌడ్, విశ్రాంత ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి ప్రముఖ కవి గంట మనోహర్ రెడ్డి అవధాని చుక్కయపల్లి శ్రీదేవి హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలోని కవులు కళాకారులు, సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## గద్వాల బిజెపి పార్టీ కౌన్సిలర్ల అభ్యర్థుల మొదటి జాబితాను అధికారికంగా ప్రకటించిన బిజెపి

**గద్వాల సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల అభ్యర్థుల జాబితాను బిజెపి పార్టీ గురువారం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి బాబు రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు నిరంతరం శ్రమిస్తున్నారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమ ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ పార్టీకి ఓటు అడుగే హక్కు లేదన్నారు. పట్టణాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అని అది బిజెపి పార్టీతోనే సాధ్యమని అన్నారు. గద్వాల పట్టణంలోని 24వార్డులకు సంబంధించి అభ్యర్థుల మొదటి జాబితాను బిజెపి జిల్లా ఇంచార్జి బాబురెడ్డి విడుదల చేశారు. 3 బీసీ జనరల్ –+. పాండు. 4 రాజ మహిళ –ా.రూబేక. 5 జనరల్ – +. నరసింహులు. 6 రాజ జనరల్ –శాలన్న. 7 జనరల్ –ఖ.హరిశంకర్.. 8 బీసీ మహిళ–జయలక్ష్మి. 9 జనరల్ ం. శ్రీమన్నారాయణ. 10 జనరల్ మహిల –ూ. శిల్ప. 14 జనరల్ – తిమ్మన్న. 15బీసీ మహిళ –లక్ష్మీ. 16 జనరల్ మహిళ– సమత . 17 జనరల్ –ఖ. మానస. 18 బిసి మహిళ –ఖ.అనురాధ. 19 బీసీ జనరల్ –టి. రామాంజనేయులు. 20 బీసీ మహిళ –ఖ. మాధవి. 26జనరల్ మహిళ – టి. క్రిష్ణ వేణి. 28జనరల్ –అమర్నాథ్ . 31ఎస్సి మహిళ –జె. రుతమ్మ. 32జనరల్ మహిళ–సద్దల జ్యోతి. 33బిసి. మహిళ– బండల పద్మావతి. 34 బిసి. మహిళ– బండల రామలక్ష్మి. 35 జనరల్– వీర ప్రకాష్. 36.జనరల్ మహిళ–జయశ్రీ రజక. 37బీసీ మహిళ –ా. మంజుల. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, ఓబీసీ మోర్చా దాస్, మాజీ కౌన్సిలర్ శ్రీమన్నారాయణ ,నరసింహ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జజు మాట్లాడుతూ విద్యుత్ నియంత్రిక చెడిపోతే డిపార్ట్మెంట్ వాహనంలోనే తీసుకెళ్లి రిపేర్ చేయించి తిరిగి తీసుకొచ్చే బాధ్యత విద్యుత్ శాఖదే అని రైతులకు సూచించినారు. మరియు నందారంలో నూతన సబ్‌స్టేషన్ పనులను విద్యుత్ జిల్లా అధికారులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల అధికారులు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద దగడ గ్రామంలో ఘనంగా శివ స్వాముల మెట్ల పూజ.



**చిన్నంబావి /సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామంలో శ్రీ భవాని సమేత శంభు లింగేశ్వర స్వామిమహా పడిపూజ ఆహ్వాన కార్యక్రమం,మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ముఖ్య అనుచరులు,మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్రారెడ్డి గారు, ఉమ్మడి వీపనగండ్ల మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ గారు, కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్ గారు, మరియు పెద్ద దగడ గ్రామ సర్పంచ్, భాస్కర్ యాదవ్ మియాపూర్ గ్రామ సర్పంచ్, ఆంజనేయులు మియాపూర్ జ్యోతి గౌడ్, శివ స్వాములు, మండలంలోని గ్రామల ప్రజలు, తదితరులు కూడా మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామ స్మరణతో గ్రామం మొత్తం మారుమోగిపోయింది భక్తులు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

## సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వాటర్ ట్యాంక్ లు బహుకరణ




**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామం లో దరూర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని పి ఎస్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో ర్యాలంపాడు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలకు మూడు వాటర్ ట్యాంకులు జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ వారి ఉపాధ్యాయ బృందం బృందం విద్యార్థినీ విద్యార్థులు సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## పరుమల బిచ్చమ్మ మృతదేహానికి నివాళి అర్పించిన మాజీ సర్పంచ్ దీ=ూ నాయకులు రంజిత్ కుమార్.



**చిన్నంబావి/ సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలం వెలటూర్ గ్రామంలో అనారోగ్యంతో అకాలమరణం చెందిన పరుమల బిచ్చమ్మ పార్థివ దేహానికి పూలమాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన దీ=ూ నాయకులు పసుపుల రంజిత్ కుమార్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సంగటి మద్దిలేటి గారు, రవి చిన్నంబావి ఉపసర్పంచ్ బిచ్చన్న గారు మరిము స్వామి,కృష్ణ,చక్రి, మధు, వేణు, వంశీ, శివ, అరవింద్, మరియు గ్రామస్తులు అందరూ నివాళులు అర్పించారు.

## రెండవ రోజు 57 నామినేషన్లు దాఖలు. పుర కమిషనర్ మహమూద్ షేక్.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం వివిధ పార్టీల నుండి అభ్యర్థులు 57 నామినేషన్లు రిటర్నింగ్ అధికారులకు దాఖలు చేసినట్లు పుర కమిషనర్ మహమూద్ షేక్ తెలిపారు. బిజెపి పార్టీ నుండి 9, కాంగ్రెస్ పార్టీ నుండి 18, బిఆర్ఎస్ పార్టీ నుండి 19, బీఎస్పీ నుండి1, సిపిఐ నుండి1, ఇండిపెండెన్స్ 9, దాఖలైనట్లు కమిషనర్ వెల్లడించారు, ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు 8 మంది రిటర్నింగ్ అధికారులను నియమించడం జరిగిందని, అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ పేర్కొన్నారు, ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహిస్తున్నమని కమిషనర్ తెలిపారు, అన్ని పార్టీల అభ్యర్థులు అధికారులకు సహకరించాలని కమిషనర్ మహమూద్ షేక్ కోరారు.

## బిజెపి నుండి నామినేషన్లు దాఖలు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీలో వార్డు కౌన్సిలర్ గా భారతీయ జనతా పార్టీ నుండి పలువురు అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగింది. ఎనిమిదో వార్డు నుండి జ్యోతి ,ఆరో వార్డు నుండి భరత్ ,మూడో వార్డ్ నుండి చెట్ల లలిత రాజు, ఒకటో వార్డు నుండి సువర్ణ తదితరులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మండల నాయకులు అశ్విని కుమార్ సూరి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద సిద్ధరేవుల ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో పురాతన బావిని పరిరక్షించండి



**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో గల పురాతన రాతి కట్టడం బావిని పరిరక్షించాలని పలువురు భక్తులు కోరుతున్నారు. గతంలో ఇక్కడ తపస్సు చేసి స్వామివారికి పూజలు నిర్వహించిన శ్రీ శేషదాసులు నిత్యం ఈ బావిలోనే స్నానం చేసి ఆంజనేయ స్వామి అభిషేకాలు నిర్వహించేవారు అని అట్టి పవిత్రమైన బావిని పునరుద్ధరించి భక్తులకు అందుబాటులో తీసుకురావాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

## రెండవ రోజు 57 నామినేషన్లు దాఖలు పుర కమిషనర్ మహమూద్ షేక్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం వివిధ పార్టీల నుండి అభ్యర్థులు 57 నామినేషన్లు రిటర్నింగ్ అధికారులకు దాఖలు చేసినట్లు పుర కమిషనర్ మహమూద్ షేక్ తెలిపారు. బిజెపి పార్టీ నుండి 9, కాంగ్రెస్ పార్టీ నుండి 18, బిఆర్ఎస్ పార్టీ నుండి 19, బీఎస్పీ నుండి1, సిపిఐ నుండి1, ఇండిపెండెన్స్ 9, దాఖలైనట్లు కమిషనర్ వెల్లడించారు, ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు 8 మంది రిటర్నింగ్ అధికారులను నియమించడం జరిగిందని, అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ పేర్కొన్నారు, ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహిస్తున్నమని కమిషనర్ తెలిపారు, అన్ని పార్టీల అభ్యర్థులు అధికారులకు సహకరించాలని కమిషనర్ మహమూద్ షేక్ కోరారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ



**గోపాలపేట సూర్య:** గోపాలపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్సై జగన్మోహన్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టారు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదని డ్రైవింగ్ లైసెన్స్ సు కచ్చితంగా కలిగి ఉండాలని వాహనాల వెంట సర్టిఫికెట్లు కలిగి ఉండాలని వివరించారు మైనర్లు వాహనాలను నడపవద్దని అన్నారు యువకులు మితిమీరిన వేగంతో వాహనాలు నడపవద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన టిఆర్ఎస్ నాయకులు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణం నందు రాష్ట్ర ప్రస్తుత క్రీడా శాఖ మంత్రి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన దండు శ్రీనివాసులు ,రవి, వెంకటేష్ సిద్ధప్ప మొదలగువారు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మంత్రి పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రహమతుల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్ నామినేషన్ కార్యక్రమానికి టిపిసిసి అధికార ప్రతినిధి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే హాజరై నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో ఎంతమంది ఆశావాహులు ఉన్న పార్టీ టికెట్ ఇచ్చిన వారికి అందరు కలిసికట్టుగా మద్దతిచ్చి గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు, కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఏదో ఒక రోజు మంచి అవకాశం వస్తుందని అది గమనించి పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న 22 మంది అభ్యర్థులు అందరిని సమన్వయంతో కలుపుకొని పనిచేయాలని అభ్యర్థులకు ఎమ్మెల్యే సూచించారు, గెలిపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, భూపతి రెడ్డి, వర్కాల భాస్కర్ రెడ్డి, జిల్లెల్ల రాములు, షాన్ వాజ్ ఖాన్, రమ కాంత్ రెడ్డి, సంతు యాదవ్, సతీష్, వెంకటేష్, భాస్కర్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## ఈ ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ చెల్లదు - డిఈఓ

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్ :** జిల్లా కేంద్రంలోనికొన్ని పాఠశాలలు 2026-27 విద్యా సంవత్సరానికి గాను నర్సరీ తరగతి నుండి 10 వ తరగతి వరకు అక్రమంగా అడ్మిషన్స్ చేపడుతున్న ప్రభుత్వ అనుమతి పొందని పలు పాఠశాలలపట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల తల్లిదండ్రులకు గురువారం ఓ పత్రిక ప్రకటన ద్వారా డి ఈఓ సూచించారు.డి ఈ ఓ ప్రవీణ్ కుమార్ వివరాలు తెలుపుతూ,ప్రభుత్వం చేత గుర్తింపు పొందని లేదా గుర్తింపు లేని పాఠశాలలో తమ పిల్లలను అడ్మిషన్ చేయరాదని జిల్లా విద్యాశాఖాధికారి, మహబూబ్ నగర్ గారు ఆదేశించినారు. ఏదైనా ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్ తీసుకునేముందు అట్టి పాఠశాలకు రికగ్నిషన్ ప్రభుత్వం చేత గుర్తింపు ఉన్నదా లేదా అని తెలుసుకొని మరియు గుర్తింపు లేనట్లయితే అట్టి పాఠశాలలో పిల్లలను అడ్మిషన్ చేయరాదని తెలిపారు.ఆర్చిడ్స్ ఇంటర్నేషనల్ పాఠశాల,ఢిల్లీ పబ్లిక్ పాఠశాల,ద మాస్టర్ మైండ్ పాఠశాలలకు ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేదు. కావున ఆ పాఠశాలలో పిల్లలను చేర్పించరాదని డి ఈఓ తెలిపారు.

## సీఎంకప్ మండల స్థాయి పోటీలు ప్రారంభించిన ఎంపీడీవో ఎంఈఓ

### - ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్



**మదనాపురం సూర్య న్యూస్:** సీఎం కప్ రెండో విడత లో భాగంగా గురువారం రోజున మదనాపురం మండలం స్థాయి సీఎం కప్ పోటీలను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో ప్రసన్న కుమారి, ఎంఈఓ ఫారూక్ హుస్సేన్ పాఠశాల హెచ్ఎం మహేందర్ గౌడ్ మదనాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి శారద రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ నారాయణ, మహేష్ మైనార్టీ నాయకులు రవుఫ్ ,మండల కన్వీనర్ రాంమోహన్ పిఈటి ఈశ్వరమ్మ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్లో గెలుపొందిన మరియు జాతీయస్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు సన్మానం చేయడం జరిగింది.

# యూరియా బుకింగ్ విధానం అమలును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**అచ్చంపేట సూర్యన్యూస్:** సాగు చేస్తున్న ప్రతి రైతుకు సమయానికి యూరియా అందాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ విధానం అమలును పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ బి. సంతోష్ నాయక్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు గురువారం అకస్మాత్తుగా అచ్చంపేట పట్టణంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు.వారు యూరియా బుకింగ్ విధానం, రైతులు మొబైల్ ద్వారా యూరియాను ఎలా బుక్ చేసుకుంటున్నారు. యూరియా నిల్వలు, పంపిణీ విధానం, రైతులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇకపై రైతులు క్యూ లైన్లలో నిలబడి ఇబ్బందులు పడకుండా, ఇంటి నుండే యూరియాను బుక్ చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. అలాగే, రైతులు కేవలం తమ మండలంలోనే కాకుండా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎక్కడైనా అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను బుక్ చేసుకొని యూరియా బస్తాలు పొందవచ్చని స్పష్టం చేశారు. యూరియా బుకింగ్ సమయంలో రైతు భరోసాకు అనుసంధానమైన మొబైల్‌నెంబర్ కలిగిన ఫోన్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా, రైతు భరోసాకు అనుసంధానమైన మొబైల్ నెంబర్ మార్పు అవసరమైతే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవలసిందిగా సూచించారు .రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని యూరియా బుకింగ్ ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని పారదర్శకంగా యూరియా పంపిణీ జరగాలని ఎరువుల విక్రయదారులు వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యూరియా బుకింగ్ విధానం అమలుతో బ్లాక్ మార్కెటింగ్‌కు అవకాశం లేకుండా నిజమైన సాగు రైతులకు మాత్రమే యూరియా అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా యాప్ బుకింగ్ ద్వారానే పంపిణీ

### - మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్

**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఈ రోజు నుంచి మన జిల్లాలో ఎరువుల పంపిణీ కార్యక్రమం పూర్తిగా యాప్ ఆధారంగా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ తెలిపారు. రైతు సోదరులు అందరూ ఈ విషయాన్ని గమనించి యూరియా బుకింగ్ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని ఆయన కోరారు.యాప్ ద్వారా ఎప్పుడు, ఎవరి వద్ద ఎంత యూరియా అందుబాటులో ఉందో రైతులు తమ లాగిన్‌లో స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో ఎంత యూరియా నిల్వ ఉంది, మన జిల్లాలో ఎంత ఉంది అనే వివరాలు కూడా యాప్‌లో స్పష్టంగా కనిపిస్తాయని చెప్పారు. ఒకవేళ రైతు ఫోన్ నెంబర్ ఆధార్ లేదా రైతు వివరాలతో లింక్ కాలేకపోతే, వెంటనే తమ వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి ఫోన్ నెంబర్‌ను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఎరువుల సరఫరాపై రైతులు ఎలాంటి అధైర్యానికి లోనుకావద్దని, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మరియు డీలర్లు నిరంతరం అందుబాటులో ఉంటారని కొర్ర రమేష్ తెలిపారు.

# గుర్తింపు లేని పాఠశాలల పై చర్యలేవి సూర్యకథనానికి స్పందన

### - కలెక్టర్ ప్రమేయంతో మేల్కొన్న విద్యాశాఖ
### - వెలుగులోకి వచ్చిన గుర్తింపు లేని స్కూళ్లు
### - 3 అక్రమ స్కూళ్లకు తాళం వేసిన ఎంఈఓ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ప్రభుత్వం అనుమతి లేకుండా 2026-27 విద్యాసంవత్సరానికి అడ్డదారిలో విద్యార్థులను చేర్చుకోవడం,అమాయక తల్లిదండ్రులను మోసపూరితంగా అడ్మిషన్ తీసుకోవడం వరుస కథనాలు సూర్య పత్రికలో ప్రచురితమైంది.జిల్లా కలెక్టర్ విజయేందిరాబోయి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో, ఇప్పటివరకు కనీసం కనిపించని అక్రమాలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి. గుర్తింపు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటూ, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నడుస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్,ద మాస్టర్ మైండ్ స్కూల్,ఆర్చిడ్ ఇంటర్ నేషనల్ స్కూల్ ప్రైవేట్ స్కూళ్లను గురువారం ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ క్లోజ్ చేయించారు. ఇన్ని రోజులు ఈ స్కూళ్లు ఎలా నడిచాయి ఎవరి కనుసన్నల్లో నడిచాయి? విద్యార్థి సంఘాలు చాలా కాలంగా హెచ్చరిస్తూనే ఉన్నాయి. ఫిర్యాదులు ఇచ్చాయి. ఆందోళనలు చేశాయి. మీడియా ముందు విషయాలు పెట్టాయి. కానీ అప్పటివరకు నిద్రలో ఉన్న విద్యాశాఖ, కలెక్టర్ దృష్టికి వచ్చిన తర్వాతే మేల్కొంది. ఇది అధికారుల చిత్తశుద్ధి వల్ల తీసుకున్న నిర్ణయం కాదు. విద్యార్థి సంఘాల పోరాటానికి వచ్చిన తప్పనిసరి చర్య అని విద్యార్థి సంఘాలు సంతోషం వ్యక్తపరిచారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన యాజమాన్యాలపై, అలాగే అవి నడవనిచ్చిన అధికారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ జరపాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ సంఘటన ద్వారా ఒక విషయం తేటతెల్లమైంది. పోరాటం ఉంటేనే పరిపాలన కదులుతుంది. విద్యార్థి సంఘాలు లేవంటే అక్రమాలు ప్రశాంతంగా సాగుతాయి. ఈ విజయం సాధించేవరకు వెనుకడుగు వేయని ప్రతి విద్యార్థి సంఘ నాయకుడు, కార్యకర్తకు అభినందనలు. ఇది సంపూర్ణంగా విద్యార్థి సంఘాల పోరాట జయం. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ భరత్, డి వై ఎఫ్ ఐజిల్లా కన్వీనర్ ప్రశాంత్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా సెక్రటరీ భరత్ పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న టీజీఎస్సీ స్టడీ సర్కిల్

### - ఫౌండేషన్ కోర్సుల దరఖాస్తుగడువు
### - స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్

**పాలమూరు సూర్య న్యూస్:** తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ మహబూబ్ నగర్ జిల్లా బ్రాంచ్లో5 నెలల ఫౌండేషన్ కోర్సు (గ్రూప్-2,3 మరియు 4) తో పాటు బ్యాంకింగ్, ఆర్ ఆర్ బి మరియు యస్ యస్ సి పోటి పరీక్షల కోచింగ్ కు గాను దరఖాస్తు గడువు నేటితో ముగుస్తుందని స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గల గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హత గల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అభ్యర్థులు దీనికి అర్హులు అని పేర్కొన్నారు. అభ్యర్థులు www.tsstudycircle.co.in" వెబ్సైటు నందు సంబంధిత డాక్యుమెంట్లతో వివరాలు ఎంట్రీ చేస్తూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 8న,55 మార్కులకు జిల్లా కేంద్రం లో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. శిక్షణకు ఎంపికైన వారికి 5 నెలలు ఉచిత హాస్టల్ వసతి, భోజన వసతి, 150 రోజుల శిక్షణ,నాణ్యమైన తరగతులు,విలువైన స్టడీ మెటీరియల్, పర్సనల్ అలవెన్స్ పొందే అవకాశం ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి వివరాలకు వెబ్ సైట్ ఞఞఞ.ంర్బుఎఎఱతీఎశ్రీవ.ఎశీ.ఱఅ నందు నోటిఫికేషన్ చూడాలని, 8977340006, నెంబర్ ను సంప్రదించాలని ప్రకటనలో కోరారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757